సినిమా



శ్రీరామా పిక్చర్సువారి "దేశద్రోహులు"లో దేవిక, కాంతారావు, రామారావు

దేశద్రోహులు

పృథ్వీరాజుపై గల కసికొద్దీ ఘోరీ మహమ్మద్ నాశ్రయించిన జయచంద్రుడు, పురుషోత్తముని పై కోపంకొద్దీ ఆలెగ్జాండర్‌తో పీకమైన ఆంభి మహారాజువంటివారు మాత్రమే "దేశ ద్రోహులు" కానక్కరలేదు. తమ అంతులేని స్వార్థం, దురాశలపల్లవరలను పెంచి, వత్తులుల కొరతను సృష్టించి ప్రజాజీవనాన్ని కల్లోల పరచడం. నైతిక సూత్రాలను, ప్రభుత్వ చట్టాలనుకూడా కాలదన్ని సంఘంలో అపాయాలను, అశాంతికి కారకులయ్యేవారు కూడా "దేశద్రోహులు" క్రిందికే వస్తారు.

కొంతమంది యిలాంటి దేశద్రోహులకథే శ్రీరామా పిక్చర్స్‌వారి "దేశద్రోహులు" చిత్రం.

ఈ నెల 7 వ తేదీన మిచిలా అయిన ఈ చిత్రాన్ని, 7 వ తేదీన ఉదయం విజయవాడ జైహింద్ టాకీస్‌లో పత్రికా ప్రతినిధులకు ప్రివ్యూ యిచ్చారు.

"దేశ ద్రోహులు"లో బడు పాత్రలను సాంఘిక అరిష్ట కారకములుగా తీసుకొన్నారు. (1) డబ్బు కొరకు ఎంతటి దుండగానికైనా వెనుకాడని ఆడంబర జీవి భుజంగరావు (మిక్కిలినేని); (2) అహాయక ప్రజల పొట్టలు కొట్టి అవసరమైతే ఖూనీలు కూడా చేయుంగల అభద్రయ్య (రమణారెడ్డి); (3) ప్రకాశేవ అనే పేరుతో హాస్టల్ సౌమ్యుడు, దానధర్మాలు గావచ్చినడబ్బును, పదార్థాలను విద్యార్థులకు వాడకవాటిని స్వతైకర్యం జేసుకొనే దీనజనసేవా సమితి గౌరవకార్యదర్శి కరుణాకరం; (4) కంట్రోలు సరుకులను బ్లాక్ మార్కెట్‌లో రెండింతలు, మూడింతలు ధరలకు అమ్మే వైదీనంస్థోప్పు యజమాని సన్యాసిరావు; (5) లౌకికంగా ప్రజల అస్తులను కాజేస్తూ, వడ్డీవ్యాపారం నడిపే షావుకారు (రాజబాబు).

కథా ప్రారంభంలో భుజంగరావు, అభద్రయ్యలు కలిసి, తమ కిందివారలో బ్రతకు తెరువు చూపిన దేశరావు అనే కోటీశ్వరుణ్ణి, జోగిందర్ (రాజనాల) అనే రౌడీ వల్ల హత్య చేయిస్తారు. దానివల్ల భుజంగరావు గొప్ప పితి మంతుడయ్యాడు. కాని భుజంగరావు అభద్రయ్య ఒకరి నెత్తిన ఒకరు చేతులు పెట్టదలచు కొన్నాడు. లందులో భుజంగరావుదే కొంచెం పై చేయి అయ్యింది. ఈ ముగ్గురి మధ్య వైరం ప్రారంభ మయింది.

భుజంగరావుకు లీల (దేవిక) అనే ఒక ఒక్క కూతురుంది. ఆమె పేదవాడైన రామూ (రామారావు) ని ప్రేమించింది. ఈ పెండ్లి భుజంగరావు కిష్టంలేదు, కాని లీలపట్టుదలగా వుంది. అందుకని అతనికి యివ్వదలచు నిశ్చయించినట్లేనటించి దొంగతనం కారణంచూపి రామానిఅరెస్టు చేయిస్తాడు.

అయితే రామూ నిర్దోషిగా వదలివేయబడే లోపునే లీలను రమ (కాంతారావు) అనే లక్షాధికారికిచ్చి పెండ్లి చేస్తాడు. ఈ పెండ్లికి లీలచేలబాత్కారంగా భుజంగరావుఒప్పించాడు.

భుజంగరావుఓడ కనిలో వున్న జోగిందర్ రమణుడు మోసంచేసి తన రహస్య నివాసం కష్టలో బందిస్తాడు. అంతకుముందే సూర్యాపేటనుండి రమ వచ్చేటప్పుడు అతన్ని బందించేందుకు జోగిందర్ రౌడీలు కుట్రపన్నిన సందర్భంలో రామా అతన్ని విడిపిస్తాడు. ఆసందర్భంగా రామూ, రమా పరస్పర స్నేహం నెలకొనింది. కాని అది ద్వేషంగా మారింది. రామూ లీలను రమా సతళ యిందాడు.

సరిగ్గా ఈ సమయంలోనే రమణజోగిందర్ చేతిలో చిక్కాడు. లీలను కూడా జోగిందర్ ఎత్తుదుపోయి బలాత్కరించడం ప్రారంభించాడు. ఇదే సందర్భంలోనే జోగిందర్ భుజంగరావుకు ఖూనీ చేశాడు.

రామూ, అతని మిత్రుడు గోపీ (రేలంగి) ఆలోచించి దీనికంతా మూలకారకుడైన జోగిందర్‌ను పట్టుకొంటేకాని పరిస్థితులు కుదుట బడవని అందుకు పూనుకుంటారు. మరొక ప్రక్క పోలీసుశాఖ ప్రయత్నాలు కూడ తీవ్రమయ్యాయి. నిర్బంధంలో పుండగానే రమ అనుమానం నివృత్తి అవుతుంది. అందరి దృష్టి పతితంగా రౌడీ జోగిందర్ అరెస్టు అయ్యాడు. రామూకు బెయ్లర్ ఆఫీసర్ కరుణ (జానకి)కి పెళ్ళికాబడంతో శుభం.

రామూగా రామారావు, రమగూగాకాంతారావు, లీలగా దేవిక, భుజంగరావుగా మిక్కిలినేని, రౌడీ జోగిందర్‌గా రాజనాల, ముఖ్యపాత్రధారులుగా చాల చక్కగా నటించారు. కథా కథనం సాఫీగా నడిచింది. మాటలు కథకు తగినట్లు ముక్తసరిగా బాగున్నాయి. ముఖ్యంగా పోబ్రోగ్రఫీ బాగుంది. "జగమే మారినది, మధురమగుగా ఈ వేళ" యుగళ గీతం, ఆదే పాట రామూపాడినప్పుడు, "నాతో నువ్వే ఆడాలి" "ఓరంగుల గువ్వ రవ్వలమువ్వ" పాటలు శ్రావ్యంగా వినిపించాయి.

ఈ చిత్రం కాలరీత్యా సకాలంలోనే వచ్చిందనాలి. ఎందుకంటే మున్ను పెన్నడూ లేనంతగా నేడు ప్రజాజీవనం దుఃఖభూయిష్టమై యుంది. ప్రతివస్తువు ధర నిత్యం పెరిగి పోతున్నది. ముఖ్యంగా ఆహారపదార్థాల ధరలు మరీమరీ పట్టాలలో ఏ కాస్తయినా మంచి ఉంటే, ఆ కొంచెం కూడా అమలు కాకుండా సంఘవిద్రోహశక్తులు చూస్తున్నాయి. హోస్టళ్ళకు ప్రభుత్వ మిచ్చే గ్రాంటే చాల తక్కువ. ఉంటే దాన్నికూడా ఖర్చుపెట్టక, దానధర్మాలను దిగమ్రింగి విద్యార్థుల నోరుకొట్టడం వంటి వాటిని వింటున్నాం. కడుతున్న వంతెనలు, స్కూళ్ళు, భవనాలు నిలువునాకూలుతున్నాయి.

వీటికి తోడు ఈలాంటి దుష్టశక్తులను అదుపులో పెట్టడం పోయి, ప్రభుత్వం తానే వాటిచేఅదుపులో పెట్టబడుతున్న కాలంలో మసలుతున్నాము. ఈ విధంగా సాంఘిక జీవనంలో ప్రశాంతత, నీతి నియమాలు కొరవడినవి.

ఇలాంటి వాటిని చూచాయగానైనా తన మన "దేశ ద్రోహులు"చిత్రనిర్మాతలను అభినందించకుండా వుండలేము. కాని వీటిని తగినంత బహిర్గత పరచి, దేశానికి, ప్రజలకు వాటివలని నష్టమును నొక్కి చెప్పలేదు. హామూలు కథాగమనానికి అవసరమైనంత మేరకు అలాంటి పాత్రలను, వాటి చర్యలను పరిమితం చేశారు.

అయినప్పటికీ హామూలు కథగాకూడ "దేశద్రోహులు" చిత్రం చాల బాగా నడచింది. శ్రీ జోళ్ళ సుబ్బారావుగారి దర్శకత్వం, కథా కథనం దాగా సాగినందున, నటీనటులు అందరూ పాత్రల స్వభావ మెరిగి నటించినందున, కథ మంచిహుషారుగా నడుస్తుంది.

సుతేజ్ ప్రొడక్షన్స్‌వారి "రాముడు భీముడు"లో గిరిజ, రమణారెడ్డి, రేలంగి

హైద్రాబాద్‌లో స్టూడియోల నిర్మాణానికి పలువురి ఉత్సాహం

హైదరాబాద్‌లో ఫిల్ము పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం ఇవ్వజూపిన సౌకర్యాలను వినియోగించుకోగోరిన వారినుండి నిర్ణీతమైన గడువు ముగ్గిన నెలాఖరులోగా ప్రభుత్వానికి 74 మంది దరఖాస్తులు, ఉత్తరాలు వచ్చాయట.

కొత్త స్టూడియోల నిర్మాణాన్ని చేపట్టగల మని చదఖాస్తులు పెట్టినవారిలో శ్రీయుతులు ఎల్. వి. ప్రసాద్, బి. సుబ్బారావు, బి. ఎస్. రంగా, మీర్జాపూర్ రాజా (మద్రాసు) శంకర రెడ్డి (లవకుశ నిర్మాత), సి. ఆర్. దాస్ (సాధన పిక్చర్స్), సుందరసన్ అండ్ కంపెనీ (ఢిల్లీ), ఆరోరా ఫిల్మ్స్ (బొంబాయి), సైన్ ఇండియా ఇంటర్నేషనల్‌లిమిటెడ్ (బొంబాయి) మహావీర్‌సింగ్ (హైదరాబాద్ ఫిల్ముస్టూడియో) ఉన్నారు.

వీరిలో శ్రీ బి. సుబ్బారావు హాలీవుడ్ వద్దలో మోలాలీవద్ద వెంకటేశ్వర మూవీలాండ్‌ను నెలకొల్పాలని సంకల్పించారు. మీర్జాపూర్ రాజా తన పేర ఒకటి, తన భార్య శ్రీమతి కృష్ణవేణిపేర మరొకటి—మొత్తం రెండు స్టూడియోలను నెలకొల్పాలనుకొంటున్నారు. బాబా ప్రొడక్షన్స్‌కు చెందిన సులేమాన్ బాబా, మీర్ అలంపేట్వ సమీపంలో స్టూడియోను నెలకొల్పాలని ఆశిస్తున్నారు.

వీరంతా గాక, ఢిల్లీకి చెందిన ఆడియోవిజువల్ ఎజ్యుకేషనల్ ఫిల్ము ఆఫ్ ఇండియా వారు హైదరాబాదులో ఒక డాక్యుమెంటరీ స్టూడియో, 16 మిల్లీమీటర్ల రిడక్షన్ లేబరేటరీ నెలకొల్పాలనుకొంటున్నారు. వారు అయిదు లక్షల రూపాయల ఋణం, 200 ఎకరాల భూమిగాక, కేవలం ఒక లక్ష రూపాయల ఋణం, పది ఎకరాల భూమి మాత్రం ప్రభుత్వాన్ని అడిగారు.

ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఒక నిబంధనావళిని తయారుచేసింది. దానిలో హైదరాబాద్‌లో నెలకొల్పబోయే ప్రతి స్టూడియోలో ప్రొసెసింగ్ లేబరేటరీ, సౌండ్ లేబరేటరీ, ఒక థియేటర్, అరమం మూడు ఫ్లోర్‌లు ఉండాలని నిర్దేశించింది.

స్టూడియోల నిర్మాణమే గాక హైదరాబాదులో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మళయాళ, ఒరియా భాషలలో చలనచిత్రాన్ని నిర్మించగలమని నిర్మాతలు ఆసక్తులు వ్రాశారు. వారిలో శ్రీ కె. ఎ. అబ్బాస్ (బొంబాయి)కూడ వారిలో ఒకరు.

రాష్ట్ర ప్రభుత్వ ఫిల్ము అండ్ ఎగ్జిబిషన్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఆర్. రావు ఇటీవల బొంబాయి వెళ్ళినప్పుడు హైదరాబాద్ వాతావరణం, చక్కని దృశ్యాలు తమ నెంతో ఆకర్షించాయని, తామక్కడ చిత్రాలు నిర్మించుకోవాలనుకొంటున్నామని చాలమంది చెప్పారు.

'మూగ మనసులు' శతదినోత్సవం

బాబూ మూవీస్‌వారిచే తెలుగులో మొదటి సారిగా, చిత్రంలోమూడవపంతుకు పైగా గోదావరి తీర ప్రాంతం ఆధారంగా బొబ్బిలిలో చిత్రీకరించబడిన 'మూగ మనసులు' చిత్రం మే 9 న ఆంధ్రప్రదేశ్‌లో 19 కేంద్రాలలో 100 రోజులు పూర్తిచేసి ఈనెల 12 వ తేదీన అమలాపురంలోను, 14 వ తేదీన హైదరాబాద్‌లోను శతదినోత్సవాలు జరుపుకొనున్నది.

ఈ చిత్రానికి 1963 లో రాష్ట్ర పతి యోగ్యతాపత్రం లభించి, ప్రభుత్వంచే గౌరవింపబడింది. మరియు ఇంట నగరాలలో ఏ తెలుగు చిత్రానికి రానంత ఆదాయం సంపాదించి చిత్రనిర్మాణ కర్తను సృష్టించిన మొదటి సాంఘిక చిత్రం. హైదరాబాదులో తెలుగు వాతావరణం పెరుగుతున్న యీ రోజులలో మూగమనసులు చలనచిత్ర పరిశ్రమను జాతీయస్థాయికి కొనిపోయింది.

"కాశ్మీర్-కి-కలీ"లో శర్మిలా టాగోర్

రేఖా అండ్ మురళీ వారిచే చిత్రనిర్మాణం

రేఖా అండ్ మురళీ అన్డ్సు అనే కొత్త చిత్ర సంస్థ, సాంఘిక చిత్రాన్ని ప్రారంభించబోతున్నది. రేఖా అండ్ మురళీ అన్డ్సు అనేది ఇంతవరకు నాటక సంస్థ. సినీనటుడు పద్మనాభం, వల్లం నరసింహారావు మున్న గువారు ఈ నాటక సంస్థను నిర్వహిస్తూ వచ్చారు. ఇప్పుడు పద్మనాభం ఆ సంస్థ పేరున చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఇందులో సావిత్రి, రామారావులు నాయకీ నాయకులుగా నటిస్తారని తెలుస్తున్నది. కథ, మాటలూ వీటూరి వ్రాస్తున్నారు. కె. హేమాంబరధరరావు దర్శకత్వం వహిస్తారు. చాల మంది కొత్త నటీనటులు కూడా ఈ చిత్రంలో నటిస్తారని తెలుస్తున్నది. కోదండపాణి - సంగీత దర్శకుడు, నృత్యాలు: హీరాలాల్.

మే 14 న విడుదల కానున్న "హస్టారమ్మాయి"లో హరనాథ్, ఎస్. విజయలక్ష్మి

విజయవాడ మున్సిపల్ స్వర్ణోత్సవడాక్యుమెంటరీ

ఏప్రిల్ 24 న దేశమంతటా విడుదల అయిన భారతీయ వార్తా చిత్రంలో యితర ముఖ్యాంశాలతోబాటు, విజయవాడ పురపాలక సంఘ స్వర్ణోత్సవ దృశ్యాలు కూడా వున్నవి. ట్రాంబేలోని అణుశక్తి స్థావరంలోని, 3 కోట్ల 20 లక్షల ఖర్చుతో, యేర్పాటు చేసిన ప్లాటినం ఉత్పత్తి యంత్ర సముదాయం కూడ గమనించదగ్గ విశేషం.

జాతీయ రక్షణ నిధి సహాయార్థం కలకత్తాలో భారతదేశం - స్వాన్‌టన్ కామన్వెల్త్ క్రికెట్లజట్ల మధ్య జరిగిన పోటీని, బొంబాయిలో కీర్యాల్ భారత హాకీజట్ల మధ్య జరిగిన పోటీని కూడ చూడవచ్చును.

ఫిల్మ్స్ డివిజనల్ డాక్యుమెంటరీ చిత్రం

ఫిల్మ్స్ డివిజను తయారుచేసిన "శాస్త్రవేత్తల శాప" అన్న డాక్యుమెంటరీ చిత్రం మే 8 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అయింది. వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి తాలూకు శాస్త్రవేత్తల జీవితా దేశంలోని సాంకేతిక, వైజ్ఞానిక నిబ్బందీలను గురించిన సమాచార దృశ్యాలు యీ చిత్రంలో వున్నాయి.

న్యూఢిల్లీలో పౌర బహుమతుల ప్రదానానికి సంబంధించిన దృశ్యాలు మే 8 వ తేదీన విడుదల జన ఈవార్తాచిత్రంలో ముఖ్యమైనవి. పిల్లలకు ప్రభుత్వ బహుమతులు ప్రదానం, ధైర్య సాహసాల ప్రదర్శనకు పతకాల బహూకరణ, అఖిలభారత వైద్యసంస్థ ద్వితీయ స్వాతంత్రోత్సవ దృశ్యాలు కూడ ఆ చిత్రంలో చూడవచ్చు.

రాజస్థాన్‌లో జరిగిన మహావీర జయంత్యుత్సవాలు, శ్రీనగర్‌లో ఈద్ పేరుకలు మొదలైన అంశాలకు సంబంధించిన దృశ్యాలు కూడ పై చిత్రంలో వున్నాయి.

నవరత్న ఖడ్గ రహస్యం

నిత్యకల్యాణి ఫిలిమ్స్‌వారి "పచరతపు" (అరవం) తమిళానువాదంలో ప్రజల మన్ననలందుకొన్నది. ఆ చిత్రాన్ని శ్రీ సాహితీ ఫిలిమ్స్‌వారు "నవరత్నఖడ్గ రహస్యం" అను పేరుతో తెలుగులో సమర్పిస్తున్నారు. ఇందులో దేవిక, రాజశ్రీ, రాజనాల, నాగయ్య, పంతులమ్మాయి, ఆసంజీ, ఆలోకన్ మొదలగువారు నటించారు. సంగీతం: హనోక్, దర్శకత్వం: విశ్వనాథ్. సెట్టింగులు, బొబ్బిలి దృశ్యాలు కాక మేడులు గగుర్పొడిచే అనేక రకములైన కత్తి యుద్ధాలు, అసక్తి దాయకమైన సన్నివేశాలతో దీనిని రూపొందించారు. పెద్దపురి - ఎలుగు బంటు, పోరాటం ప్రత్యేక ఆకర్షణ: ఈ చిత్రాన్ని మేనెలలో విడుదల చేయుటకు ఇంటర్నేషనల్ పిక్చర్సువారు సన్నాహాలుచేస్తున్నారు.

నారంగ్‌ఫిలిమ్సువారి "మోహనాంగి"లో రాజశ్రీ

'భారతీయ ప్రథమ యుద్ధ చిత్రం 'సంగమ్'

ఆర్. కె. ఫిలిమ్స్‌వారి "సంగం" లో రాజకపూర్, వైజయంతీమాల

ఆర్. కె. ఫిలిమ్స్ వారు నిర్మించిన పెక్కిలర్ చిత్రం సంగమ్‌లో గల అనేక విశిష్టతలతో బాటు మరొక ముఖ్యమైన విశేషం కూడా వుంది. ఒక విధంగా చూస్తే యీ మధ్య కాలంలో నిర్మించిన ప్రథమ భారతీయ యుద్ధ చిత్రం 'సంగమ్' అని చెప్పవచ్చు. ఈ చిత్రం నెట్స్ మీదుగ వెళ్లేలోపుగా సంగమ్ స్క్రిప్టులో అనేకమైన మార్పులు చేయబడ్డాయి. దానితో బాటు యీ చిత్రంలో రాజకపూర్ నిర్వహించిన పాత్రను కూడా ఆ యా మార్పుల కనుగుణంగా రూపొందించారు. ఆ పాత్ర వైమానిక దళాధిపతిగా మారిపోయింది.

మన దేశంలో జాతీయ అత్యయిక పరిస్థితి ఏర్పడింది. రాజ్‌కపూర్‌కూడా ఆ పరిస్థితుల కనుగుణంగా కథా గమనాన్ని మార్చివేశారు. భారత రక్షణశాఖతో, ఆ శాఖ మంత్రితో చర్చలు జరిపారు. తత్ఫలితమే ఆతని పాత్ర మార్పుకు కారణం. ఈ చిత్రములో చూపబడిన వైమానిక దృశ్యాలు, యుద్ధ దృశ్యాలు మన వైమానిక దళం వారి ప్రత్యక్ష పర్యవేక్షణ, సహాయ సహకారములతో జాగ్రత్తకత గోదరించేటట్లు తగు శ్రద్ధ వహించారు. ఈదృశ్యాలను చిత్రీకరించటానికి రాజ్‌కపూర్ తన యూనిట్‌తో సేఫా, లడక్ యుద్ధరంగాలకు వెళ్ళారు. నేపాలోని దృశ్యాలు లేహ్‌పూర్ మిలిటరీ హాస్పిటల్‌తో చిత్రీకరింపబడ్డాయి.

ఈ చిత్రంలో ప్రాముఖ్యం వహించే సంఘటన అంటే కథానాయకుడు యుద్ధరంగంలో నిర్వహించిన వీరోచిత పాత్ర. అక్కడ మానిన సాహసానికే కథానాయకునకు జాతీయ పతకం (నేషనల్ అవార్డు) లభిస్తుంది. దీన్నికష్టపరిస్థితులలో చిత్రీకరింపవలసివచ్చింది. ఈ ప్రాంతాలు సముద్ర మట్టానికి చాల ఎత్తున వుండడంవలన ప్రాణవాయు సాధనాలు ఉపయోగించినవలసి వచ్చింది. ఇతర వైమానిక దళ దృశ్యాలను పూనాలోని వైమానికదళ విమానాశ్రయంలోను, లోహెగాంగ్ ఎయిర్ ఫోర్సులోను, ఖడక్వాస్లాలోని మిలిటరీ ఎకాడమీలోను చిత్రీకరించారు. ఈ యుద్ధదృశ్యాలు 'సంగమ్'లో గల మానసిక సంఘర్షణలకు తక్కువ వాతావరణం సమకూర్చాయి. 'సంగమ్' చిత్రాన్ని యీ నెలలో ఆంధ్ర ప్రాంతంలోని ముఖ్యకేంద్రములలో నవయుగ ఫిలిమ్స్‌వారు విడుదల చేయటానికి సన్నాహాలు చేశారు.

కథ:

మర్లోరమ

మైత్రేయ

ప్రజలపక్షపు సమయాల్లో ఎవరివాళ్ళు ఎవరుండి తప్పురోడలలో చాలా నేర్పు కనబడుతుంది.

అహాయత్వం జరిగిన పరిణామాల్లో నేర్పు లోపించి, అవేళం పనిచేస్తోంది. పరిస్థితులు ప్రమాదపూరితమైతే జీవితాలు అంతమవుతుంటాయి.

నాచల్ల పలానా జీవితం అంతమయిందనే వార్త మనిషి మనసులో యిమిడిపోతే, ప్రాణి అనంతంలో కలసిపోయిన ప్రదేశంలో నిత్యం రగులుతవలసివస్తే, భయం చెప్పంటి కలకచేస్తే, వారికి అదే సరళంగా హడుతుంది.

రాధయ్య ఒకరోజు ఫ్యాక్టరీ ఆఫీసు గదిలో చాలా రాత్రయినాకా కూర్చున్నాడు. ఆఫీసులో చూడాల్సిన లావాదేవీలన్నీ చూచుకున్నాడు. గుమాస్తాలంతా వెళ్ళిపోయారు. దీపాలు పట్టపగలల్లె వెలుగుతున్నవి. మిల్లు మౌత జోలపాడినట్లుగా వుంది. బద్ధకంగా వుండేమో ఒక్కసారి వాళ్ళు విరిచి, ఆవులించుతూ ఇదుచేపు కిటికీలోంచి చూచాడు. గేటుతాళం వేయబడింది. గేటుకు బయటా లోపలా పెద్ద పెద్ద లైట్లు వెలుగుతున్నవి. ప్రక్కనే వున్న గదిలో గేట్‌మన్ రామసుబ్బయ్య చుట్ట కాల్చుకుంటూ కూర్చున్నాడు.

మిల్లులో తిరుగటానికి అలవాటు పడ్డ రెండు కుక్కలు మధ్యనున్న మెట్లలో కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నాయి. బోసు మోగుతోంది. రిసీవరు తీసి మాట్లాడాడు. అద్దాలతలుపు తెరుచుకుంది. బోయ్ లోనికొచ్చాడు. దిమ్మగా వినవస్తున్న మిల్లుమోత ఓ క్షణం చెవులు హోరెత్తి చేసింది.

"అయ్యగారూ కాఫీ తెమ్మంటారా?" అన్నాడు బోయ్.

"వద్దు కానేపు పనుకుంటాను. పన్నెండు కొట్టగానే లేపు. యింటికి వెళతాను. ఒకవేళ ఆడుతున్న ధాన్యం ఈ లోపుగానే అయిపోతే చెప్పు" అంటూ పురమాయించాడు బోయికి. వాడు వెళ్ళిపోతూ, మళ్ళీ ఒక్కక్షణం తలుపు తీసి మూసేలోపు చెవులు హోరెత్తించింది. మిల్లుమోత.

రేడియో మీదకు మనసుపోయింది. రేడియోను ఆన్ చేశాడు. తమిళ సంగీతంకావచ్చు- "తాయ్-నాయ్" మంటోంది. కట్టేశాడు.

మీదువాల మీదకు, ఇనప్పెట్టెమీదకు దృష్టి సారించి, అరచేతులు కళ్ళకడ్డుకొని, ఇష్టదేవతలను ఒక్కమాటు మనసులో తల్చుకొని వెన్నువాల్చాడు. మెత్తనిసోఫాలోకి. కన్నుమూశాడు

మళ్ళీ వొక్కసారి మిల్లుమోత చెవుల్లో మారుమ్రోగింది. కళ్ళు తెరచాడు. ఎదురుగా గుర్తా ఒకడు - ఎర్రమీసాలవాడు వచ్చి నిలచి సలాం చేశాడు.

"అచ్చా! ఖాన్" అన్నాడు కళ్ళు మూశాడు. వాడు వెళ్ళిపోయాడు.

కిటికీ వెలుపలి చల్లగాలి మెల్లమెల్లగా లోనికి వస్తోంది. వచ్చినగాలి పంకాగాలితో కలసి మళ్ళీ బయటికి పోతూంది.

రాధయ్యకు కన్నంటుకోవటంతో పాపే, ఓ స్వప్నలోకం...ప్రియురాలు...సరసాలు ... నిద్రావస్థను నడుపుతున్నాయి.

తన మిల్లులో పనిచేసిన రమ, రమ అక్క లక్ష్మి వందు వయసులో ఇంట్లోఅన్నివసులూ చేస్తూన్నట్టు, లక్ష్మి వెళ్ళయిపోయి - మళ్ళీ కంటికే కనుపించకుండా వెళ్ళిపోయినట్టూ, రమ తన కళ్ళ ముందు కనుల పండువుగా తిరుగుతున్నట్టూ కల నడుస్తోంది.

పండుగ పండుగకు అప్పు చెల్లెళ్లు వచ్చి హారాం చేసి హమూళ్ళు తీసుకుంటూ. అన్నీ అక్కర్లపట్లా మేమే పెద్దల మంటూ ఆ ఇంట్లో అన్ని పనుల్లోను చేయిచేసుకునేవాళ్లు.

అందమయిన దుస్తులు వేసుకునేవాళ్లు - కనుకట్టు - తలకట్టు చక్కచేసుకునేవాళ్ళు - ఏ కాలంపూను ఆకాలంలో ధరించేవాళ్ళు - వాళ్ళను చూడటానికి మిల్లులో పనివాళ్ళంతా - వూరిలో వున్నవాళ్ళంతా వొళ్ళంతా కళ్లుచేసుకునేవాళ్ళు.

రాచయ్య స్వప్నం సాగిపోతుంటే..... యౌవనపు వంపుసొంపుల్లో రమ-లక్ష్మి పెరిగిపోతోంటే; అందంలో, ఆనందంలో వారి జీవనయాత్ర సాగిపోతోంటే, రాధయ్య చూపుల్లో - ఆలోచనల్లో - ఏదోకృత్రిమం - ఏదోఅసూయా భావాలు బలమై - నిలయమై. హృదయాన్నీ, మనస్సునూ లోబరచుకొని నరాలకు సాహసం నూరిపోశాయి.

యింకా ఆ కల అలాసాగిపోతూంటే, అతని కన్నులముందు రమ ఏకాంతంగా అనేకపొద్దు-ఎన్నోహద్దు-చేతికందే దూరంలో-మాటకందే దూరంలో తిరుగుతున్నది.

ఏ దేవతా మహిమచేతనో ఆ మిల్లంతా పై జయంతి భవనమైనట్టు-సరినరాలన్నీ కదిలేవీ వున్నానవసమయినట్టు, తన చుట్టూ దేవతలంతా సకరసరభరితంగా నాట్యమాడుతున్నట్టూ-రమ రాధగా, తాను కృష్ణుడుగా నాట్యం చేస్తున్నట్టు కూడా కలగంటున్నాడు.

కంటున్నకల కదలిపోయింది. వనమూ భవనమూ, దేవతా సమూహమూ, అదృశ్యమై, తనూ రమ మిల్లుబెల్లో వాచుటలాను పక్కన గుసగుసలాడుతున్నట్లు - రమ తన బాహువుల్లో తన తనువును ఆనంద డోలికల్లో ఊయల లాగించినట్టూ మధురానుభూతిని పొందుతుండగా—

ఓ సమ్మెటపెట్టు అతని తలపై పడ్డట్టు కెవ్వున కేకపెట్టాడు. క్రింద పడ్డ మెనుక ఆ సమ్మెటపెట్టు పెట్టినవాడు రమ మొగుడు రాముడని గ్రహించాడు. మొగుడు సమ్మెట దెబ్బలు వేస్తుంటే, రమ గూడా తన బాహుబంధంలోంచి పారిపోయి మొగుడిప్రక్క చేరి దాదాపు గుసగుసలాడుతూ తన గుండెల్లో పొడుస్తున్నట్టూ కలగన్నాడు.

ఆ సమ్మెట పెట్టులూ - గుసగుసపోట్లుహావాళ్ళు హూనసలు పోటుంటే, పోటాలో నుండి క్రిందపడ్డ రాధయ్య బొల్లుడూ కేకలు వెడుతున్నాడు.

అతను యింకా స్వప్నావస్థనుండి జాగ్రదవస్థను చేరుకోలేదు.

ఆ సమయంలో అక్కడున్న పరివారమూ, పనివాళ్ళూ అందరూ వాళ్ళ వాళ్ళ పనులు ఆపేసినచ్చి ఆఫీసుగది నిండిపోయారు.

గేట్‌మన్ రామసుబ్బయ్య రాధయ్యముఖాన నీళ్ళు కొట్టి, కిటికీకి దగ్గరగా సోఫాపట్టింది, లందులో రాధయ్యను కూర్చో పెట్టింది ఉపచారం చేస్తున్నాడు.

రాధయ్య గుండె యింకా వేగంగా కొట్టుకుంటున్నది. కళ్ల తెరచాడేగాని కళ్ళు బైళ్లు కమ్మి వున్నాయి. మాట వెగలక నాలుకా, పెదవులూ, వొణుకుతూనే వున్నాయి యింకా. ఒక్కసారి కలువలు కమ్మిన దేహం, వేడిని పెంచుకొంటోంది.

రాధయ్య కళ్లు మెల్లగా - కొద్దిగా తెరచి - పట్టూ మూగి వున్న జనాన్ని చూచి "నేను బ్రతికే వున్నానా?" అన్నాడు.

"అదేంటండి అట్లా అంటారు. మీకేం భయంలేదు. ఏదో భయంకరమయిన కలగని వుంటారు. అంతే. మీరేమీ కంగారు పడకండి" అన్నాడు రామసుబ్బయ్య.

"మూగివున్న జనంలో ఒక ప్రక్కవున్న రాముడ్నిచూచి, వణుకుతూ "దయ్యం" అన్నాడు అప్రయత్నంగా.

మిల్లు మేనేజరుగా పనిచేస్తున్న మీరా సాహెబు, ముందుకొచ్చి "అయ్యగారూ! మీరు ఇక డా వద్దు యింటికి పోదాంపదండి" అన్నాడు.

"ఆఁ" అన్నాడు రాధయ్య. సూతిలో మూలిగినట్లున్న ఆ మాట అందరికీ వినపడ లేదు.

మీరా సాహెబ్ రామసుబ్బయ్యతో అన్నాడు- "రామా సుబ్బయ్యగారూ! అయ్యగార్ని యింటికి పంపండి: నేనూ ఎల్లి యిబూతి మంత్రించి యిస్తా" అని అంటూ తొందరచేశాడు.

"నీవూ కాయలోనే వెళ్ళు. అయ్యగారివెంట వెళ్ళి వీభూతి మంత్రించి యిచ్చిరా! అవసరం అయితే యీ రాత్రికి అక్కడే వుండు" అన్నాడు రామసుబ్బయ్య.

"అట్లాగే" అన్నాడు మీరా సాహెబ్.

పెద్దలూ కారు తీసుకొచ్చాడు ద్రయివరు. దయ్యం పట్టిందన్నారు కొందరు - దయ్యం గాదు, గియ్యాంగాదు - ఏదో పీడకల అన్నాడు కొందరు.

రాధయ్య అవసరాలుదీర్చే సన్నాసయ్య, ఇదే సందు అదే సందు అనుకొని కాబోలు రామయ్యనేవుడు కొరకొరా చూస్తూ "మాడు, చూడరా! యిప్పటికెన్నిసార్లు? బ్రతికుండగా వెంటబడ్డది చాలక. చచ్చికూడా వెంటబడుతోంది దొరగార్ని" అన్నాడు.

సందు దొరికితే సన్నాసయ్యను వెంటాడాలనుకునే కోటయ్య రాముడికోపు కాళాడు.

"చల్లేవోయ్, చూపించావు తెలివితేటలు? యింకాపు - చచ్చిందేమో చేసిందని బతికున్న వాళ్ళమీద యేడుస్తానేం" అన్నాడు.

సన్నాసయ్యకు కోటయ్యంటే కొంచెం జంకే! అంతటితో వూరుకోలేక, ఏమీఅననూ లేక- "కోపుకాళా? కాయలేదనుకున్నా! ఆ గాలిదాన్ని బట్టి-భూస్థాపితం చేసియ్యక పోతే నాపేరు సన్నాసయ్యేగాదు చూసుకో" అన్నాడు ఆవేశం అణచుకుంటూ.

యిద్దరినీ మందలించాడు రామసుబ్బయ్య. రాధయ్య, మీరాసాహెబ్ కారులో యింటికి పోయారు. ఆ షిఫ్టులో పనిచేస్తున్న కార్మికులంతా కాసేపు దయ్యాల సంగతులు చెప్పుకున్నారు. దయ్యాల మహిమలు ఒకరిని మించి ఒకరు వర్ణించుకుంటున్నారు.

మేస్త్రీ వచ్చి అందరినీ పనులమీదకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. అందరూ తమ తమ పనుల్లోకి వెళ్ళారు. మిల్లు మళ్ళీ రొద మొదలు పెట్టింది.

రామి చనిపోయిన తరువాత దయ్యమయి ఆ మిల్లులో తిరుగుతున్నదని వారందరి విశ్వాసం. ఏ ఒక్కరూ ప్రత్యక్షంగాచూడటం, చూడప్రయత్నించటం జరగకపోయినా, వాడు చూచారని వీరు. వీరు చూచారని-వాడు చెప్పుకోటం ఆచార మయిపోయింది.

రమారమి ఆమిల్లుకట్టియాక పై ఏళ్లుఅయింది. మిల్లు కట్టినరోజుల్లో ఒక అడకూలి మిల్లు బావిలోకి దూకి చచ్చిపోయింది. ఆ తరువాత పదియేళ్ళకు ఒకరోజు మగళవం ఒకటి మూట కట్టి బావిలో వేసినట్లు కనుగొన్నారు. పదేళ్ళనాడు మిల్లులోనే పనిచేసే రామి మిల్లులోనే దనిపోవడంతో ఆ మిల్లుకు 'దయ్యాలమిల్లు' అని పేరు వచ్చింది. మిల్లులో పనిచేసే కార్మికులు పీఒక్కరూ రాత్రిళ్ళు మ

ఈనాటి పరిస్థితుల పరిణామంలో శాంతియుత సామాజిక పరివర్తనం అసంభవం కాదు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం యొక్క సర్వసాధారణ విధానం విషయంలో తాము 1957 - 60 ల నాటి మాస్కో ప్రకటనకూ, స్టేట్‌మెంట్‌కూ గట్టిగా బలపడుతున్నామనీ, దానిని సరిగ్గా వ్యాఖ్యానిస్తున్నది తాము మాత్రమేననీ, చైనా పార్టీ ఇంతవరకూ చెపుతూంది. ఇతరులే దానికి కట్టుబడిపుండడం లేదని చెపుతూంది.

అయితే, వారి ఈ కొత్త ప్రకటనలో ఆ ధోరణే కనబడదు. సోషలిజంలోకి శాంతియుతంగా మార్పు వచ్చే అవకాశంఉన్నదనే విషయంలో తమకు ఎప్పుడూ అనుమానమే నని చెపుతూ, అట్లా జరగడానికి అనుకూలించే పరిస్థితులను తాను ఊహించలేనని గట్టిగా చెప్పింది.

కొన్ని దేశాలలో గ్రామికులు శాంతియుత పద్ధతులలో అధికారాన్ని పట్టుకొనే అందుకు అవకాశం వున్నదని మాస్కో ప్రకటనలోనూ, స్టేట్‌మెంటులోనూకూడా విస్పష్టంగా పేర్కొనబడింది. అయితే ఇది సర్వత్రా జరిగితీరే సూత్రమని చెప్పలేదు. పైగా అనేక దేశాలలో విప్లవాత్మకమైన హింసాచర్యలకు పూనుకోకుండా అధికారం చేతబట్టుకొనే అవకాశం లేదని గుర్తించాయిగూడాను.

ఇప్పుడు చైనా సోదరులు తాము ఎప్పుడైనా, ఎక్కడైనా శాంతియుతమైన మార్పువచ్చే అవకాశం వున్నదని నమ్మనేలేదంటున్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమానికి సంబంధించిన పైరెండు పత్రాలలోనూ ఈ భాగాన్ని తాము ఎత్తుగడల దృష్టితో మాత్రమే బలపరచామన్నారు. "సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులకు ఈ అభిప్రాయం కలిగించి తప్పు చేశామని ఎవరన్నా అన్నట్లయితే మేమా విమర్శను స్వీకరించడానికి సిద్ధంగా వున్నాము" అన్నారు.

మాస్కో ప్రకటనా, స్టేట్‌మెంటూ "హింసాయుతమైన విప్లవమే విశ్వజనీన సూత్రంగా వొక్కిచెప్పలేదొని వారు మనకి చెప్తున్నారు.

నిన్నటివరకూ ఆరెంపవత్రాల పరిరక్షణ తమ కాపాడేటందుకై నడుంకట్టినట్లుగా నటించిన చైనీయులు నేడవి అసమగ్రంగా వున్నాయనీ, వానిని సవరించాలని కోరుతున్నారు.

"అంతర్జాతీయ గ్రామికవర్గంయొక్క విప్లవాత్మకప్రయోజనాలరక్షణకోసమూ,సోదరపార్టీల కార్యక్రమ పత్రాలను రివిజనిస్టులు దురుపయోగపరచకుండా అపేటందుకూ, కమ్యూనిస్టు-కార్మికపార్టీల సంయుక్త సంప్రదింపులతో ప్రకటనలోనూ. స్టేట్‌మెంటులోనూవున్న ఆ సూత్రీకరణను సవరించి, మార్క్సిజం-లెనినిజంయొక్క విప్లవాత్మక సిద్ధాంతాలకు అనుగుణంగా మార్చాలని మా అభిప్రాయం."

చైనీయుల అభిప్రాయం ఇప్పుడు స్పష్టం చేయబడింది. ఈ విధంగా బయటపడి చెప్పడానికి వారింతకాలం తీసుకోవడం విచారకరం.

మూల విభేదం

సాయుధ పోరాటపు వ్యూహాన్నీ, ఎత్తుగడలనూ నిరాకరించవలసిందని ఏ కమ్యూనిస్టు పార్టీకీ ఆదేశాలిచ్చే సమస్య లేదు. మనపార్టీ ఆ విధంగా ఎన్నడూ చేయలేదు. పైగా సామ్రాజ్యవాదం చేత అణచివేయబడిన వలస ప్రజలూ, కార్మికులూ సాగించిన సాయుధ పోరాటాలన్నింటినీ పూర్తిగా బలపరిచింది.

చైనా సోదరులు మాస్కో ప్రకటనను, స్టేట్‌మెంటునూ సవరించాలంటున్నారు. శాంతియుతంగా సోషలిజంలోకి మార్పురాదు అనే పిడివాదాన్ని అనుసరించవలసిందిగా ప్రతి కమ్యూనిస్టు పార్టీని ఒత్తిడిపెట్టాలంటున్నారు. సాయుధ తిరుగుబాటు మార్గమొక్కటే అనుసరించ గలమంటూ ఈ దృక్పథాన్ని బలపరిచే టందుకు దిసమా ప్రచారమూ, ఆందోళనా చేయగోరుతున్నారు.

మామూలు పద్ధతిలోనే, ఈ సిద్ధాంతానికి బలంగా, ఈనాటి పరిస్థితులలో చాల దేశాలలో శాంతియుత పరివర్తనకు అవకాశం వుందనే వారి మాటలకు తప్పకు వ్యాఖ్యలు చేయడమూ వారిని తిట్టడమూ సాగిస్తున్నారు. మార్క్సిస్టు లెనినిస్టు రచనల నుంచి అంతూ పొంతూ నబలు సందర్భమూ లేకుండా కొటేషన్లుగుప్పిస్తున్నారు.

రెండు ఉదాహరణలు

వారి తిట్లకు రెండుదాహరణలు: "గుత్త పెట్టుబడిదారీ విధానానికి ఉపయోగపడేదంగా" జాతీయారణమూ, ప్రణాళికా పథకాలను సాగించి జాతీయార్థిక వ్యవస్థను సోషలిస్టు రూపంలోకి మార్చాలని ఇటాలియను కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నదని నిందించారు. ఆ ఆరోపణకు ఆధారాలేవీఇవలకు.

"సోవియటు సమాజంలోని పెట్టుబడిదారీ శక్తులు ఒక పుష్పెనలాగ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సిద్ధాంత రంగాలలోనూ సోవియట్ జీవిత రంగాలన్నిటినీ ముంచేస్తున్నాయి. సోవియట్ యూనియనులో నిరంతరాయంగా వ్యాపించి పోతున్న ఈ పెట్టుబడిదారీ శక్తులే కృశ్చేవ్ రివిజనిజానికి సమాజంలో ప్రాపు"- అని వారు చెప్పారు.

ఎంతోసాక్ష్యం వుంటేతప్ప ఏ కమ్యూనిస్టు పార్టీ కూడ అటువంటి ఆరోపణలు చేయరాదు. వట్టి అపవాదులూ, అల్లరీ తప్ప వీనికి సాక్ష్యం ఏమాత్రం లేదు.

ఆదినుంచి అంతంవరకూ చైనీయులు పిడివాద ధోరణిలోనే వ్యవహరిస్తున్నారు. ఏపెట్టుబడిదారీ దేశంలోను గాని, యాపత్రపంచం మొత్తంగాగాని పరిస్థితులు ఏమిటో వారు జాగ్రత్తగా పరిశీలించడంలేదు. సందర్భంలేకుండా కొన్ని వాక్యాల నుదహరించడంతో వానికి అర్థంలేకుండా పోతుంది. ఆ అర్థరహితమైన కొటేషన్లను కుప్పించి సర్వకాల సర్వావస్థలలో వుపయోగపడేఔషధగుళికగానూచిస్తున్నారు

"నిజ పరిస్థితులలోని నిర్దిష్ట, విస్పష్టలక్షణాలేమిటో అధ్యయనం చేయడానికి బదులు, కంఠోపాఠం చేసిన కొన్ని సూత్రాలను అర్థం పర్థం లేకుండా వప్పచెప్పుతూ, కొందరు పాతకాలం నాటి బోల్షివిక్కులు, అనేక సందర్భాలలో మన పార్టీ చరిత్రలో నగుబాట్లు పాలయ్యారు"- అని 1917 ఏప్రిల్‌లో లెనిన్ దుయ్యబట్టారు, చైనా వారు సరిగ్గా అదే పని చేస్తున్నారు.

శాంతియుత పరివర్తనావకాశాలున్నాయనే వారిని పెట్టుబడిదారీ పార్లమెంటులమీద అమాయకపు ఆశలు పెట్టుకున్నారంటూ నిందించి, వారిమాటలకు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. గ్రామిక వర్గానికి పార్లమెంటులో అధికసంఖ్య లభిస్తే రాజ్యాధికారం పట్టుకొన్నట్టేనని కృశ్చేవ్ చెప్పుతున్నట్లు చైనా వారంటున్నారు.

మనం ఎరిగివున్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ ఏదీ అలాగ వూహించడంలేదు. సరిగ్గా దీనికి వ్యతిరేకంగా మేము లేబర్‌పార్టీకి చెందిన కార్మికులలో ఎన్నో ఏళ్ళనుంచి ప్రచారం చేస్తున్నాము.

శాంతియుత పరివర్తన కవకాశం వుందన్న వారిని పెట్టుబడిదారీ విధానం సోషలిజంలోనికి అదే పెరుగుతుందనీ, రాజ్యాధికారాన్ని కార్మికులు స్వాధీనం చేసుకోవడం అనవసరమైన పనియనీ చెప్పే మితవాద సోషల్ డెమాక్రట్లతో పోలుస్తూ చైనా సోదరులు తమ పత్రంలో పేరొకచోట వ్రాశారు. మన పార్టీ అటువంటి భ్రమలకు వ్యతిరేకంగా పోరాడుతూనే వస్తూంది.

చివరకు, కామ్రేడ్ కృశ్చేవ్‌నూ. ఆవిధంగా శాంతియుత పరివర్తనావకాశాలున్నాయని నమ్మేవారినీ రిపార్మిజానికి తండ్రి యనదగిన బెర్న్‌స్టీన్‌తోనూ, ఎరల్ బ్రౌడరు (అమెరికా) తోనూ పోల్చారు. ఈ ఇద్దరు కూడా కార్మికుల అధికార స్వీకారం ఎడ విశ్వాసం ఏ మాత్రమూ లేనివాళ్ళే. ఈ చెత్త అభిప్రాయాన్ని ధృవీకరించేటందుకు వారు తీసుకొచ్చిన కొటేషన్లు వట్టి మోసం.

పార్లమెంటులో మెజార్టీ

ఈనాటి నూతన పరిస్థితులలో శాంతియుత పరివర్తన కవకాశం వున్నదని చెప్పి ఏ కమ్యూనిస్టూ, పార్లమెంటులో మెజార్టీ లభించడంతో రాజ్యంగ యంత్రాన్ని స్వాధీన పరచుకోగలనని ఎన్నడూ చెప్పలేదు. అనేక మార్లు బ్రిటిష్‌పార్లమెంటులో లేబర్‌పార్టీమెజార్టీ సంపాదించింది. సంపాదించినాక బ్రిటిష్ పాంప్రదాయాల కనుగుణంగా, బూర్జువా రాజ్యాంగయంత్రాన్ని నిర్వహించడం చూస్తూనే వున్నాం.

కార్మికుల తరఫున మాట్లాడు తున్నామనే వారికి పార్లమెంటులో మెజార్టీ వుందంటే దాని కనేక అర్థాలు చెప్పవచ్చు. బహిరంగంగా పెట్టుబడిదారీ వర్గానికి చెందిన పార్టీలకన్న పెట్టుబడిదారీ వ్యవస్థను ఈ మెజార్టీ ఎక్కువ సమర్థవంతంగా నిర్వహించడానికి పూనుకొంటుంది. అలా చేయడంలో డ్రేడ్‌యూనియన్లకూ, ఇతర కార్మికవర్గ సంస్థలకూ కడలెడలేని పరిస్థితులను కల్పిస్తుంది. దక్షిణపక్ష లేబరు ప్రభుత్వం ఇటువంటిదే.

పెట్టుబడిదారీ దేశాలలో "గ్రామికవర్గం రైతాంగాన్నీ, మేధావుల్నీ, ఇతర దేశభక్త వర్గాల్నీ తోడు చేసుకొని, దృఢనిశ్చయంతో పెట్టుబడిదారులూ, భూస్వాములలో రాబడేదే స్వధనాన్ని అనుసరించే సమయానుకూలవాదుల్ని తొంగజ్రోగి, ప్రజా ప్రయోజనాలను వ్యతిరేకించే అభివృద్ధి నిరోధకులను ఓడించగలదు. పార్లమెంటులో స్థిరమైన మెజార్టీని తెచ్చుకోగలదు".

— అన్న కామ్రేడ్ కృశ్చేవ్‌ను చైనా సోదరు లుదహరిస్తున్నారు.

దీనిని "అందిస్తూ" చైనా సోదరులు ఏ దేశంలో గుత్త వ్యాపారులూ, వారి ప్రభుత్వాలూ పార్లమెంటు అధికారాలను కొంత మేరకు తగ్గించినారో వుదాహరణలు ఇచ్చారు. సోషలిజాన్ని శాంతియుతంగా సాధించే అవకాశాలున్నాయనే వాదాన్ని నిరాకరించ దానికి అవి చాలనని వారి వుద్దేశం కాబోలు.

డీగల్ అధికారంలోకి వచ్చాక గుత్త వ్యాపారుల ఎత్తులు ఫ్రాన్సులో తాత్కాలికంగా కొంత విజయాన్ని పొందాయని వారు చూపుతున్నారు. డీగల్ విధానాలను వ్యతిరేకించి, ప్రజాతంత్రంపునస్సంస్థాపించేటందుకై గ్రామిక వర్గమూ మధ్యతరగతులలోని అభ్యుదయ వాదులూ బలీయమైన వుద్యమాన్ని తీసుకురావడం విషయం వెనక్కి వెళ్ళేశారు.

సాక్ష్యం లేదు

ఏపాటి చిన్న సాక్ష్య ఆధారం లేకుండానే వారు ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టి "ప్రజల రంకెలకంతకు దూరమయి శిథిలమయిపోయింది." అని ధృవీకరించేశారు. ఇదో తెలివితక్కువ అభిప్రాయం. కాస్త ఆలోచనగల యూరపియను రాజకీయ పరిశీలకు డెవ్వడూ దీనినిబడ్వుకోడు. ఫ్రాన్సులో డీగల్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఏకీభావం పొందుతున్నారు.

ఇటలీలో కూడా గుత్త వ్యాపారులు అటు వంటి ప్రయత్నం చేశారు. దానిని ప్రజాసీకం సమ్మెలు మొదలగు వానితో ఎదుర్కొని తిప్పగొట్టింది. కనుక చైనా సోదరులు ఆ దేశాన్ని వుదహరించ లేదు.

గుత్త సంస్థలూ, ప్రజాతంత్రమూ

గ్రామికవర్గం సహజంలోని ఇతర ప్రజాతంత్ర శక్తులతో కలిసి గుత్త సంస్థల అభివృద్ధి నిరోధక ప్రయత్నాలను నిరోధించగలదా? నిరోధించి గుత్త వ్యాపారులను ఎదుర్కొనే టందుకు సన్నాహాలు చేయ చేయగలదా? అనేది నిర్ణయాత్మకమైన ప్రశ్న.

గుత్తవారులు అన్నిచోట్లా ప్రజలహక్కుల మీద దాడులు చేస్తున్నారు, ప్రస్తుతం వున్న ప్రజాతంత్ర సంస్థలను బలహీనపరచ ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల ఖర్చులను పరిమితం చేసే చట్టాలను త్రోసిపుచ్చుతూ బ్రిటన్‌లో ఎంతోధనం వ్యయపరచి ప్రచారం నడుపుతున్నారు. సమ్మెచేసేహక్కును తొలగిస్తూ చట్టాలుచేసి కార్మిక వర్గానికి కృంబలాలు తగిలిస్తున్నారు, పాంథిక భీకర పథకాల్ని ఆచరణలో నిరువయోగంచేస్తున్నారు. రైతుల, చిన్న వ్యాపారుల పరిస్థితిని దుర్భరం చేయ ప్రయత్నిస్తున్నారు. నిజమే.

అటువంటి పరిస్థితులలో గ్రామిక వర్గం ప్రజానీకాన్ని సమీకరించేందుకూ ప్రజాతంత్ర హక్కులపై గుత్తదార్ల దాడులను ఓడించేందుకు, శత్రుశిబిరంలోనే పోరాటం రేపేటందుకు అవకాశం లభిస్తుంది. గుత్తదారుల్ని ఏకాకుల్నిచేసి, వారిని తొలగద్రోసేటంతపోరాటం నడపడమే ఈ నాటి మన ఎత్తుగడల వుద్దేశం,

సాధారణ ఎన్నికలు వచ్చేవరకూ వేచి కూర్చోవడం అనే సమస్యలేదు. గుత్తదారుల దాడిని వివిధ దశలలో ఎదుర్కోవడానికై కార్యక్రమం ఎప్పటికప్పుడు చేసుకొంటున్నాం. సమ్మెలు, రాజకీయ ప్రదర్శనలు, పన్ను వ్యతిరేకోద్యమాలు, నిరుద్యోగానికి, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాలు ఎత్తుకోవాలి, అటువంటి పోరాటాలనుంచి (ట్రేడ్ యూనియన్లు, షాప్‌స్టీవార్డుల కమిటీలు, సహకార సంస్థలూ, కౌలుదారీసంఘాలు మొదలైన) వివిధ ప్రజా సంస్థలు తల ఎత్తుతాయి. గ్రామికవర్గం, సహజంలోని ఇతర అభివృద్ధికర విభాగాలతో కలసి దృఢపడుతుంది.

ఈ ప్రజాందోళనకూ, పోరాటానికీ ఫలితంగా ఎన్నికలలో లభించే పార్లమెంటరీ మెజార్టీ వట్టి ఎన్నికల విజయం మాత్రమేకాదు, ప్రజాపుద్యమాన్నీ ఎన్నికల పోరాటాన్నీ తీవ్రపరచి నడపవలసిన సమయంలో పార్లమెంటరీ విధానం శిథుపక్షవాతంలో తయారవుతున్నదని చైనా సోదరులు భయం వెలిబుచ్చుతున్నారు.

విప్లవ పరిస్థితులులేనిదే విప్లవంరాదని, పెట్టుబడిదారీ ప్రపంచంలోని అనేకభాగాలలో అటువంటి పరిస్థితులులేవని, చైనీయుల పత్రం అంగీకరిస్తూంది. వర్గపోరాటం వృద్ధి పొందినప్పుడే అటువంటి పరిస్థితి ఏర్పడుతుంది, గుత్తదారులను బయటకు తరిమి, వారిని సవాలు చేసే సమస్యలపై పోరాటాలు వృద్ధి పొందించడం ఏలాగ - ఆ విధంగా సామాజిక విప్లవానికి అనువైన పరిస్థితులు కల్పించడం ఎల్లాగ - అనేదే నేడు పెట్టుబడిదారీ దేశాలలోని కమ్యూనిస్టులు ఆలోచిస్తున్న మహాసమస్యలు.

ఈ విషయంలో ఏదో మామూలు సందేశాలు తప్ప చైనాకమ్యూనిస్టుపార్టీ చెప్పగలుగుతున్నదేమీ లేదు. కార్మికుల పైనుండిన పోరాటాలలో కమ్యూనిస్టుపార్టీలు పాల్గొనాలి - అంటూనే రెండో వేపున పెట్టుబడిదారీ దేశాలలో, బూర్జువా ప్రభుత్వాలపై "విశ్వజనీన సత్యం" అయిన సాయుధపోరాటాన్ని సాగించి తీరాలని చెప్పడం మరవలేదు.

ధోరణి

పార్లమెంటు విషయమై చైనీయులి ధోరణి సమసరిస్తున్నారు. ప్రజా పోరాటాలు అందుకొన్న స్థాయినిగాని, నిర్దిష్టసమయాలలో సంక్షిష్టమైన శక్తుల బలాబలాలనుగాని వారు పరిశీలించడం పద్ధతి పెట్టుకోవడంలేదు.

"రెండవ ప్రపంచ యుద్ధానంతర ఘటనలు, బూర్జువా రాజ్యాంగయంత్రంలోని కీలకభాగం పార్లమెంటుగాక సైనిక బలమేనని నిరూపించబడిపోయింది. పార్లమెంటు వట్టి అలంకారప్రాయం. బూర్జువా పరిపాలనకు ఒక ముసుగు. బూర్జువా పరిపాలనా ప్రయోజనాలనూ, అవసరాలనూబట్టి వారు పార్లమెంటరీ పద్ధతిని స్వీకరించడం త్రోసిపుచ్చటం, పార్లమెంటుకు అధికారాలు పెంచటం, తగ్గించటం, ఎన్నికల చట్టాలను ఏరుకోవడం జరుగుతుంటుంది.

చైనావారి పద్ధతి కీడి సమానా. నిర్మాణయుతమైన గ్రామిక వర్గమూ, ఇతర సామాజిక వర్గాలూ గురించిన ఆలోచనేలేదు. పార్లమెంటుమీద రాజకీయమోద్యమాలద్వారా ప్రజలు తీసుకొచ్చే ఒత్తిడి వారికి కనిపించదు. సమాజంలో బూర్జువా వర్గం తన యిష్టాన్ని చలాయించు కొంటుంది. పార్లమెంటు "ఓ అలంకారం, ఓ ముసుగు."-తప్పవేరేంకాదు.

పార్లమెంటులో లభించిన బలాబలాన్ని సమర్థించడంలో సమీకరించగల గ్రామికవర్గ శక్తులు లేవనీ, నిర్మాణయుతమైన రాజకీయ పార్టీలు లేవనీ, లక్షలకొలది సభ్యులున్న ట్రేడ్ యూనియన్లు లేవనీ, షాప్‌స్టీవార్డుల నాయకత్వాన పనిచేసే కార్మికులు గల ఫ్యాక్టరీ నిర్మాణాలులేవనీ, కోఆపరేటివ్ సొసైటీలులేవనీ, కౌలుదారీ సంఘాలు లేవనీ అనుకోవడం తప్ప మరేమీకాదు.

మేలిముసుగుకాదు

కాని, ఈ సామాజిక శక్తులేగనకవుంటే, అవి పోరాటం సాగిస్తూవుంటే, ఎన్నుకొన్న పార్లమెంటు సభ్యులను వారు బలపరుస్తూవుంటే ఆ పార్లమెంటు బూర్జువా పరిపాలనకు "అలంకారమూ, మేలిముసుగూ" కాదు, అసంస్థలోకి మహత్తరమైన వర్గసమస్యలను ప్రవేశపెడతారు. చర్చింప చేస్తారు. చట్టాలు చేయిస్తారు. అధిక సంఖ్యాకులు అత్యవసర పరిస్థితుల అధికారాలను తీసుకోగలుగుతారు.

పార్లమెంటులోనూ, బయటా తెచ్చిన వొత్తిడుల ఫలితంగా గ్రామికవర్గం ప్రవానమలయిన అనేక విజయాలను సాధించినట్లు బ్రిటన్ చరిత్ర నుంచి అనేక వుదాహరణలు కనబడవచ్చును.

వర్గపోరాటం తీవ్రమైన కొలదీ కార్మికుల వొత్తిడి పార్లమెంటు మీద, రాజ్యాంగం మీద ఎక్కువవుతుంది. ఆ ఒత్తిడి ఏవో సంస్కరణల కోసం కాదు. మూలమట్టమైన మార్పుల కోసం.

వందల ఏళ్ళుగా పార్లమెంటరీ వ్యవస్థ ఏర్పడివున్న బ్రిటన్‌లో జరుగుతున్నదది. ఆ పార్లమెంటు చుట్టూ పెద్దపెద్ద రాజకీయ పోరాటాలు సాగేయి. బ్రిటిష్ ప్రజలు సుదీర్ఘ కాలం పాగిచిన పోరాటాలకు ఫలితంగానే వారీనాడు అసంఖ్యమైన రాజకీయ హక్కులు లభించాయి. సమాజాన్ని మార్చడానికి ఊనుకొనే ఏ వుద్యమమైనా పార్లమెంటరీ మెజార్టీకోసం ప్రయత్నించడం అవసరం.

పోరాటంలో నిమగ్నులై వున్న కార్మికులు పార్లమెంటుకు వ్యతిరేకంగా గాక, దానిని పట్టుకోవాలనే దృష్టితో పురోగమించడంలో ఎంతో ప్రయోజనం ఉంది.

ప్రభుత్వాధికారివర్గం

చైనావారి ఎత్తిపొడుపులకేం గాని, బ్రిటన్‌లో నేడున్న పెట్టుబడిదారీ రాజ్యాంగం కాలాకు అధికారివర్గం యాదస్తు, సోషలిస్టు పరివర్తనలో కోరుదగదనిని మే మెన్నడూ చెప్పలేదు. ప్రజాసంస్థల కార్యక్రమాల వునాది మీద పార్లమెంటరీ మెజార్టీ రాజ్యాంగ యంత్రాన్ని మార్చాలనీ సోషలిజాన్ని సమర్థించే వారిని కీలక స్థానాలలో పుంచాలనీమేమెప్పుడూ పట్టుబడుతున్నాము.

రెండోవేపున సాయుధబలాలూ, సివిలు వుద్యోగి వర్గమూ కేవలం అభివృద్ధి నిరోధకములనడం కూడా చాలా పొరపాటు. ఈ సంస్థలలో దిగువ స్థానాలలోనూ, మధ్య స్థానాలలోనూ పూర్తిగా బోరితత్వాన్నీ, గుత్త పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచనివారు చాలమంది కనబడతారు.

గుత్తదారుల్ని కదిలించనంతవరకు వారంతా అంతగా కదలికచూపరు, వారిజీతాలు తక్కువ పుంటాయేమో చాలాఇబ్బందులుకుగురి అవుతూంటారు, ఇటీవలవారు టోరీలకు వ్యతిరేకంగానే వోటు చేశారు.

పార్లమెంటులో మెజార్టీ సంపాదించడానికి పూర్వమూ, అటు తర్వాతా కూడా ప్రజా ఉద్యమం బలపడినకొద్దీ, వారిలో మార్పు వస్తుంది. సైన్య బలగాలలోనూ, సివిలు ఉద్యోగుల లోనూ, దిగువ స్థానాలలో వుండే వారిలో అధికభాగం సోషలిస్టు ప్రభుత్వాన్ని గట్టిగా బలపరచవచ్చు. అయితే అది ఆరంభంనుంచీ ప్రజా పుద్యమం మీదనే ఆధారపడి వుంటుంది.

పార్లమెంటుకు వ్యతిరేకంగానగ, దానికి అనుకూలంగా పనిచేస్తున్నామనేది వారి దృష్టిలో చాల ప్రాముఖ్యం వహిస్తుంది. "సోషలిజానికి బ్రిటిష్‌పంథా" (సామీదస్తు రచన) లో ఈ విధంగా వ్రాయబడింది.

"పోరాటంద్వారానే ఈ మార్పు తీసుకురావడం సాధ్యం. బ్రిటిష్‌పాలక వర్గానికి బోలెడు అనుభవంవుంది. తన స్వప్రయోజనాలను కాపాడు కొనేటందుకు దయా దాక్షిణ్యాలు లేకుండా వ్యవహరిస్తుంది.

ఈ విషయాన్ని కార్మికోద్యమం అర్థం చేసుకోవాలి. అంతేకాదు గ్రామిక వర్గానికి సామర్థ్యంవున్నదనీ, ప్రతిఘటన నధిగమించి గమ్యాన్ని చేరుకోగలదనీ, సోషలిజం కోసమై చేసే పోరాటంలో అది ఐక్యంగా వున్నదనీ గ్రహించడం అవసరం"

జెకోస్లోవాకియాలో పరిపర్తన

ఏ పరిస్థితులలోనూ శాంతియుత పరివర్తన కవకాశం లేదని చెప్పే ఆవేశంతో చైనీయులు 1948లో జెకోస్లోవాకియాలో అధికారం శాంతియుతంగానే స్వాధీనం చేసుకోబడిందనే విషయాన్ని ఒప్పుకోవడంలేదు.

"సోవియటు సైన్యాల సహాయంతో" కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జెక్ ప్రజలు జర్మను ఫాసిస్టు సేనల్నీ వారికి అండగా పనిచేస్తున్నజెకోస్లోవాకియను ప్రభుత్వాన్నీ తరిమివేస్తే అక్కడ శాంతియుతంగా అధికారం పట్టుకున్నారంటారేమోనని వారు ప్రశ్నిస్తున్నారు.

జెకోస్లోవాకియాలో ఎన్నికలు జరిగాయనీ, వానితో కమ్యూనిస్టులు పార్లమెంటులోకి అధిక సంఖ్యతో ఎన్నుకొబడ్డారనీ, జాతీయ సంపతన ఏర్పరచిన మిశ్రమ ప్రభుత్వంలో వారిదే ప్రధానపాత్ర అయిందనీ చైనీయులు విస్మరిస్తున్నారు. జాతీయ సంగతన ఏర్పరచిన మిశ్రమ ప్రభుత్వం "గ్రామిక వర్గ నియంతృత్వంయొక్క ఒక రూపంగా" వాడ బాధిస్తున్నారు.

తత్ఫలితంగా చైనీయుల దృష్టిలో 1948లో జరిగింది "ఫిబ్రవరిపుటన" మాత్రమే. అమెరికను సామ్రాజ్యవాదుల ప్రోద్బలంతో జెకోస్లోవాకియాలోని అభివృద్ధి నిరోధకులు కొంతమంది "సాయుధ తిరుగుబాటు ద్వారా ప్రజల ప్రభుత్వాన్ని తొలగద్రోయడానికై విప్లవ ప్రతిఘాతక దర్యలకు పూనుకొన్నారు."-అని వారి అభిప్రాయం.

ప్రభుత్వానికి బయటవున్న అభివృద్ధి నిరోధకులు ప్రజా ప్రభుత్వంమీద చేసిన కుట్రలా మాత్రమే వారి మాటలు తోపించేస్తున్నాయి. కాని అది సరికాదు. మిశ్రమ ప్రభుత్వంలో వున్న మితవాద సోషలిస్టులూ, నేషనల్ యొక్క నేషనల్ సోషలిస్టు పార్టీ పక్షులూ ప్రభుత్వంలోంచి కమ్యూనిస్టుల్నీ, వారి మిత్రుల్నీ తరిమివెయ్యడానికి చేసిన ప్రయత్నం అది.

ఆ ప్రయత్నాన్ని ప్రజలు కలగచేసుకొని ఓడించారు. అప్పుడే నిజమైన గ్రామిక వర్గ నియంతృత్వం ఏర్పడింది. సాయుధ తిరుగుబాటూ లేదు. అంతర్యుద్ధమూలేదు.

శాంతియుత పరివర్తన

తూర్పు, మధ్య యూరపులలో యుద్ధానికి పూర్వం కన్న అటు తర్వాత వివిధ శక్తుల బలాబలాలలో మార్పువచ్చి గ్రామికవర్గం ఖచ్చితంగా అధికారం పట్టుకోవడానికి వీలిచ్చిందంటే ఎవ్వరేనా అంగీకరిస్తారు.

ఈనాడు ప్రపంచంలో కూడా బలాబలాలు మారాయి. అదే అనేక దేశాలలో శాంతియుత పరివర్తనకు అవకాశాలు కలిగిస్తూంది. కాని, చైనీయులు దానిని వొప్పుకోరు.

అసలు లెక్కడేనా శాంతియుతంగా సోషలిజంలోకి మార్పు వచ్చే అవకాశం వుందంటేనే వారి కెంతో కోపం. ఆ కోపంతోనే వారిల్లా అన్నారు:

"1918-19 లో జరిగిన హంగరియను విప్లవం శాంతియుతపరివర్తనకు ఉదాహరణగా సోవియటు పార్టీనాయకులుచెప్పేది నచ్చిఅబద్ధం. హంగరీయను బూర్జువా ప్రభుత్వం "బచ్చికంగా అధికారం ఒప్పజెప్పింది" అని సోవియట్ పత్రికలు వ్రాస్తున్నాయి. సోవియట్ పార్టీ నాయకులకు ఆ మాట లొక్కటే అభారం."

అయితే, సోవియటుపార్టీ ప్రస్తుత నాయకులే కాదు ఆలా వ్రాస్త 1919 మేనెలలో లెనినే వ్రాశాడు:

"హంగరీలో రష్యాలో జరిగినట్లు గాకుండా పూర్తిగా భిన్నమైన పద్ధతిలో గ్రామికవర్గ నియంతృత్వంలోకి మార్పువచ్చింది. బూర్జువా ప్రభుత్వం తనకు తానుగా రాజీనామా యిచ్చింది. కమ్యూనిస్టు కార్యక్రమం మీద అక్కడి కక్కడ గ్రామికవర్గంలో సోషలిజం కోసం ఐక్యత ఏర్పడింది."

దిగ్బంధనం, ఎడెలీయులు జోక్యం. చేసిన తప్పుల మూలంగా 1918-19 లో హంగరీలో వచ్చిన విప్లవం ఓడిపోయింది. అయితే బూర్జువా ప్రభుత్వంబచ్చికంగా వప్పచెప్పెయ్యడంవలననే అక్కడ గ్రామికవర్గం అధికారంలోకి వచ్చింది.

అయితే కార్మికులు శాంతియుత పద్ధతులలో అధికారంలోకి రావడం మానవచరిత్రలోనే అసాధారణ విషయమని లెనిన్ ఒత్తి చెప్పేడు. ఈనాడు చైనా సోదరులు అటువంటి అవకాశాలేలేదని త్రోసిపుచ్చుతున్నారు. 1918-19 నాటికన్న ఈనాడు పరిస్థితులు మారినప్పటికీ అవకాశాలు లేవంటున్నారు.

సోషలిస్టు వ్యవస్థపాత్ర

సోషలిస్టు వ్యవస్థ వృద్ధిపొందడంవలన శాంతియుత పరివర్తనావకాశాలు ఏర్పడుతున్నాయనే వాదనను చైనా పార్టీ పిడివాద పద్ధతిలో నిరాకరిస్తూంది.

అయినప్పటికీ, ఈ వ్యవస్థ విజయాలను ఎక్కువగా సాధించినకొద్దీ పెట్టుబడిదారీ ప్రపంచంలో సోషలిజంలోనికి పరివర్తన రావాలనే ఉద్యమం తీవ్రమవుతుంది.

విప్లవం ఏవిధంగా వచ్చినా ఇదుగు పొదుగు పెట్టుబడిదారీ రాజ్యాలు జోక్యం కలిగించుకొని దానిని నాశం చేస్తాయంటూ బ్రిటన్‌లోని దక్షిణపక్ష కార్మిక నాయకులు వాదిస్తుండేవారు. సోవియట్ రష్యా ఆ పెట్టుబడిదారీ విష వలయంలో చిక్కుకొని వున్నప్పుడు ఆ మొట్టమొదటి కార్మిక రాజ్యానికి బ్రిటిష్ కార్మికులు ఎంత తోడ్పాటు నిచ్చినా ఆ వాదనలకు కొంత అర్థం ఉండేది.

కాని, నేడు సోషలిస్టు ప్రపంచ ఆర్థికంగా, రాజకీయంగా, సైనికంగా పెరిగింది. దానితో పోలిస్తే పెట్టుబడిదారీ ప్రపంచం బలం తగ్గింది. కార్మిక విప్లవం వస్తే ప్రారంభంనుంచి దానికిప్పుడు తోడ్పాటు వుంటుంది. పరిస్థితుల్లో వచ్చిన పెద్ద మార్పు అది.

పెట్టుబడిదారీ దేశాలలోని నిరంతరాయంగా తమ జీవన స్థాయిని పెంచుకోనేటందుకు ముందుకు నెట్టుకు వస్తున్న గ్రామికులకూ, వలసదేశాలలో స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న ప్రజలకూ సోషలిస్టు ప్రపంచం యొక్క మద్దతు గొప్పస్థాయిలో వుంటుంది.

ఎన్నో రకాలా, పరాజయాలూ కలిగినా గ్రామిక ప్రజానీకం పెట్టుబడిదారీ చరిత్రలో ఏపుట్టంలోనూ లేనంత బలంగా నేడున్నారు. గుత్తదారులకు వ్యతిరేకంగా, ప్రజాతంత్రంకోసం శాంతికోసం బలీయమైన పోరాటం సాగించి, రాజకీయాధికారాన్ని పట్టుకొనేటందుకు ఖచ్చితంగా పురోగమించగల శక్తి వారికుంది.

ఈ పురోగతిని సాధించేటందుకు ప్రజాపుద్యమంలో సంస్కరణవాదుల ప్రాబల్యాన్ని నిర్మూలించాలి. కమ్యూనిస్టుపార్టీలు విజయసిద్ధుల పరిశీలన మీద ఆధారపడిన విప్లవాత్మక విధానాన్ని ఎంతబలంగా అనుసరించితే అంత ఎక్కువగా ఆ నిర్మూలన సాధించవలసుంటుంది.

ఎప్పుడు ఏ పరిస్థితులలోనైనా గ్రామికవర్గం అధికారంలోకి రావడానికి సాయుధ పోరాటమే మార్గమని కమ్యూనిస్టుపార్టీలు దానిని విశ్వజనీన సూత్రంచేస్తే ప్రజాపుద్యమాలలో అవకాశవాదులను ఓడించడం అసంభవం కాకపోవచ్చు. కాని చాలా కష్టం మాత్రం అవుతుంది.

చైనావారు ఈ పిడివాద ధోరణిని కమ్యూనిస్టు